# నిర్గమ కాండము 9వఅధ్యాయము

## పశువులకు తీవ్రమైన తెగులు

1 తరువాత యెహోవా మోషేతో ఇట్లనెను – నీవు ఫరో యొద్దకు వెళ్లి – నన్ను సేవించుటకు నా ప్రజలను పోనిమ్ము. 2 నీవు
వారిని పోనియ్యనొల్లక ఇంకను వారిని నిర్భంధించినయెడల 3 ఇదిగో యెహోవా బాహుబలము పొలములోనున్న నీ పశువులమీదికిని
నీ గుఱ్ఱములమీదికిని గాడిదలమీదికిని ఒంటెలమీదికిని ఎద్దులమీదికిని గొఱ్ఱెల మీదికిని వచ్చును, మిక్కిలి బాధకరమైన తెగులు
కలుగును. 4 అయితే యెహోవా ఇశ్రాయేలీయులకున్న వాటనన్నిటిలో ఒక్కటైనను చావదని హెబ్రీయులు దేవుడగు యెహోవా సెలవిచ్చు
చున్నాడని అతనితో చెప్పుమనెను. 5 మరియు యెహోవా కాలము నిర్ణయించి – రేపు యెహోవా ఈ దేశములో ఆ కార్యము జరిగించు
ననెను. 6 మరునాడు యెహోవా ఆ కార్యము చేయగా ఐగుప్తీయుల పశువులన్నియు చచ్చెను గాని ఇశ్రాయేలీయుల పశువు లలో
ఒకటియు చావలేదు. 7 ఫరో ఆ సంగతి తెలిసికొన పంపినప్పుడు ఇశ్రాయేలు పశువులలో ఒకటియు చావలేదు; అయినను అప్పటికిని
ఫరో హృదయము కఠినమైనందున జనులను పంపకపోయెను.

**Exodus 9 ;*The murrain of beasts.*** 9:1 Then the LORD said unto Moses, Go in unto Pharaoh, and tell him,
Thus saith the LORD God of the Hebrews, Let my people go, that they may serve me. 9:2 For if thou refuse to let *them* go, and
wilt hold them still, 9:3 Behold, the hand of the LORD is upon thy cattle which *is* in the field, upon the horses, upon the asses,
upon the camels, upon the oxen, and upon the sheep: *there shall be* a very grievous murrain. 9:4 And the LORD shall sever
between the cattle of Israel and the cattle of Egypt: and there shall nothing die of all *that is* the children's of Israel. 9:5 And the
LORD appointed a set time, saying, To morrow the LORD shall do this thing in the land. 9:6 And the LORD did that thing on the
morrow, and all the cattle of Egypt died: but of the cattle of the children of Israel died not one. 9:7 And Pharaoh sent, and,
behold, there was not one of the cattle of the Israelites dead. And the heart of Pharaoh was hardened, and he did not let the people
go.

## పొక్కు దద్దురుల పీడ

8 కాగా యెహోవా–మీరు మీపిడికిళ్ళనిండ ఆవపు బుగ్గి తీసికొనుడి, మోషే ఫరో కన్నులయెదుట ఆకాశమువైపు దాని చల్లవలెను.
9 అపుడు అది ఐగుప్త దేశమంతట సన్నపు ధూళియై ఐగుప్తుదేశమంతట మనుష్యుల మీదను జంతువులమీదను పొక్కులు పొక్కు
దద్దురులగునని మోషే అహరోనులతో చెప్పెను. 10 కాబట్టి వారు ఆవపుబుగ్గి తీసికొనివచ్చి ఫరో యెదుట నిలిచిరి. మోషే ఆకాశము
వైపు దాని చల్లగానే అది మనుష్యులకును జంతువులకును పొక్కులు పొక్కు దద్దురులాయెను. 11 ఆ దద్దురులవలన శకునగాండ్రు మోషే
యెదుట నిలువ లేకపోయిరి. ఆ దద్దురులు శకునగాండ్రకును ఐగుప్తీయులందరికిని పుట్టెను. 12 అయినను యెహోవా మోషేతో
చెప్పినట్లు యెహోవా ఫరో హృదయము కఠినపరచెను, అతడు వారి మాట వినకపోయెను.

***The plague of boils and blains.*** 9:8 And the LORD said unto Moses and unto Aaron, Take to you handfuls of ashes of
the furnace, and let Moses sprinkle it toward the heaven in the sight of Pharaoh. 9:9 And it shall become small dust in all the land
of Egypt, and shall be a boil breaking forth *with* blains upon man, and upon beast, throughout all the land of Egypt. 9:10 And
they took ashes of the furnace, and stood before Pharaoh; and Moses sprinkled it up toward heaven; and it became a boil breaking
forth *with* blains upon man, and upon beast. 9:11 And the magicians could not stand before Moses because of the boils; for the
boil was upon the magicians, and upon all the Egyptians. 9:12 And the LORD hardened the heart of Pharaoh, and he hearkened
not unto them; as the LORD had spoken unto Moses.

## వడగండ్ల పీడ

13 తరువాత యెహోవా మోషేతో ఇట్లనెను హెబ్రీయుల దేవుడైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు; నీవు తెల్లవారగానే
లేచిపోయి ఫరోయెదుట నిలిచి – నన్ను సేవించుటకు నా జనులను పోనిమ్ము. 14 సమస్త భూమిలో నావంటివారెవరును లేరని నీవు
తెలిసికొనవలెనని ఈ సారి నేను నా తెగుళ్లన్నియు నీ హృదయము నొచ్చునంతగా నీ సేవకులమీదికిని నీప్రజలమీదికిని పంపెదను;
15 భూమిమీద నుండకుండ నీవు నశించిపోవు నట్లు నేను నా చెయ్యి చాపియుంటినేని నిన్నును నీ జనులను తెగులుతో కొట్టివేసి
యుందును. 16 నా బలమును నీకు చూపునట్లును, భూలోకమందంతట నా నామమును ప్రచురము చేయునట్లును ఇందుకే నేను నిన్ను
నియమించితిని. 17 నీవు ఇంక నాప్రజలను పోనియ్యనొల్లక వారిమీద అతిశయపడుచున్నావు. 18 ఇదిగో రేపు ఈ వేళకు నేను
మిక్కిలి బాధాకరమైన వడగండ్లను కురిపించెదను; ఐగుప్త రాజ్యము స్థాపించిన దినము మొదలుకొని యిదివరకు అందులో అట్టి
వడగండ్లు లేదు. 19 కాబట్టి నీవుఇప్పుడు పంపి నీ పశువులను పొలములలో నీకు కలిగినది యావత్తును త్వరగా భద్రము చేయుము.
ఇంటికి రప్పింబడక పొలములో ఉండు ప్రతిమనుష్యుని మీదను జంతువులమీదను వడగండ్లు కురియును, అప్పుడు అవి చచ్చునని

చెప్పుమనెను. 20 ఫరో సేవకులలో యెహోవా మాటకు భయపడినవాడు తన సేవకులను తన పశువులను ఇండ్లలోనికి త్వరగా
రప్పించెను. 21 అయితే యెహోవామాట లక్ష్యపెట్టనివాడు తన పనివారిని తన పశువులను పొలములో ఉండనిచ్చెను. 22 యెహోవా –
నీ చెయ్యి ఆకాశమువైపు చూపుము; ఐగుప్తుదేశమందలి మనుష్యులమీదను జంతువులమీదను పొలముల కూరలన్నిటిమీదను
వడగండ్లు ఐగుప్తుదేశమంతట పడునని మోషేతో చెప్పెను. 23 మోషే తన కఱ్ఱను ఆకాశమువైపు ఎత్తినప్పుడు యెహోవా ఉరుములను
వడగండ్లను కలుగజేయగా పిడుగులు భూమిమీద పడుచుండెను. యెహోవా ఐగుప్తుదేశముమీద వడగండ్లు కురిపించెను. 24 ఆలాగు
వడగండ్లును వడగండ్లతో కలిసిన పిడుగులును బహుబలమైన వాయెను. ఐగుప్తుదేశమందతటను అది రాజ్యమైనది మొదలుకొని
యెన్నడును అట్టివి కలుగలేదు 25 ఆ వడగండ్లు ఐగుప్తుదేశమందతట మనుష్యుల నేమి జంతువులనేమి బయటనున్నది యావత్తును
నశింపచేసెను. వడగండ్లు పొలములోని ప్రతికూరను చెడగొట్టెను, పొలములోని ప్రతి చెట్టును విరుగ గొట్టెను. 26 అయితే
ఇశ్రాయేలీయులున్న గోషెను దేశములో మాత్రము వడగండ్లు పడలేదు. 27 ఇది చూడగా ఫరో మోషే అహరోనులను పిలువనంపి –
నేను ఈసారి పాపము చేసి యున్నాను; యెహోవా న్యాయవంతుడు, నేనును నా జనులును దుర్మార్గులము; 28 ఇంతమట్టుకు చాలును;
ఇకను బ్రహ్మాండమైన ఉరుములు వడగండ్లు రాకుండునట్లు యెహోవాను వేడుకొనుడి, మిమ్మును పోనిచ్చెదను, మిమ్మునుఇకనునిలుపనని
వారితో చెప్పగా 29 మోషే అతని చూచి– నేను ఈ పట్టణమునుండి బయలు వెళ్లగానే నా చేతులు యెహోవావైపు ఎత్తెదను. ఈ
ఉరుములు మానును, ఈ వడగండ్లును ఇకమీదట పడవు. అందువలన భూమి యెహోవాదని నీకు తెలియబడును. 30 అయినను
నీవును నీ సేవకులును ఇకను దేవుడైన యెహోవాకు భయపడరని నాకు తెలిసియున్నదనెను. 31 అప్పుడు జనుపచెట్లు పువ్వులు పూసెను,
యవలచేలు వెన్నులు వేసినవి గనుక జనుప యవలచేలును చెడగొట్టబడెను గాని 32 గోధుమలు మెరపమొలకలు ఎదగనందున అవి
చెడగొట్ట బడలేదు. 33 మోషే ఫరోను విడిచి ఆ పట్టణమునుండి బయలు వెళ్లి యెహోవావైపు తన చేతులు ఎత్తినప్పుడు ఆ ఉరుములును
వడగండ్లును నిలిచిపోయెను, వర్షము భూమి మీద కురియుట మానెను. 34 అయితే ఫరో వర్షమును వడగండ్లును ఉరుములును నిలిచి
పోవుట చూచి, అతడును అతని సేవకులును ఇంక పాపము చేయుచు తమ హృదయములను కఠినపరచుకొనిరి. 35 యెహోవా మోషే
ద్వారా పలికినట్లు ఫరో హృదయము కఠినమాయెను; అతడు ఇశ్రాయేలీయులను పోనియ్యక పోయెను.

***The plague of hail threatened.*** 9:13 And the LORD said unto Moses, Rise up early in the morning, and stand before Pharaoh, and say unto him, Thus saith the LORD God of the Hebrews, Let my people go, that they may serve me. 9:14 For I will at this time send all my plagues upon thine heart, and upon thy servants, and upon thy people; that thou mayest know that *there is* none like me in all the earth. 9:15 For now I will stretch out my hand, that I may smite thee and thy people with pestilence; and thou shalt be cut off from the earth. 9:16 And in very deed for this *cause* have I raised thee up, for to shew *in* thee my power; and that my name may be declared throughout all the earth. 9:17 As yet exaltest thou thyself against my people, that thou wilt not let them go? 9:18 Behold, to morrow about this time I will cause it to rain a very grievous hail, such as hath not been in Egypt since the foundation thereof even until now. 9:19 Send therefore now, *and* gather thy cattle, and all that thou hast in the field; *for upon* every man and beast which shall be found in the field, and shall not be brought home, the hail shall come down upon them, and they shall die. 9:20 He that feared the word of the LORD among the servants of Pharaoh made his servants and his cattle flee into the houses: 9:21 And he that regarded not the word of the LORD left his servants and his cattle in the field. 9:22 And the LORD said unto Moses, Stretch forth thine hand toward heaven, that there may be hail in all the land of Egypt, upon man, and upon beast, and upon every herb of the field, throughout the land of Egypt. 9:23 And Moses stretched forth his rod toward heaven: and the LORD sent thunder and hail, and the fire ran along upon the ground; and the LORD rained hail upon the land of Egypt. 9:24 So there was hail, and fire mingled with the hail, very grievous, such as there was none like it in all the land of Egypt since it became a nation. 9:25 And the hail smote throughout all the land of Egypt all that *was* in the field, both man and beast; and the hail smote every herb of the field, and brake every tree of the field. 9:26 Only in the land of Goshen, where the children of Israel *were,* was there no hail. 9:27 And Pharaoh sent, and called for Moses and Aaron, and said unto them, I have sinned this time: the LORD *is* righteous, and I and my people *are* wicked. 9:28 Intreat the LORD (for *it is* enough) that there be no *more* mighty thunderings and hail; and I will let you go, and ye shall stay no longer. 9:29 And Moses said unto him, As soon as I am gone out of the city, I will spread abroad my hands unto the LORD; *and* the thunder shall cease, neither shall there be any more hail; that thou mayest know how that the earth *is* the LORD'S. 9:30 But as for thee and thy servants, I know that ye will not yet fear the LORD God. 9:31 And the flax and the barley was smitten: for the barley was in the ear, and the flax *was* bolled. 9:32 But the wheat and the rie were not smitten: for they *were* not grown up. 9:33 And Moses went out of the city from Pharaoh, and spread abroad his hands unto the LORD: and the thunders and hail ceased, and the rain was not poured upon the earth. 9:34 And when Pharaoh saw that the rain and the hail and the thunders were ceased, he sinned yet more, and hardened his heart, he and his servants. 9:35 And the heart of Pharaoh was hardened, neither would he let the children of Israel go; as the LORD had spoken by Moses.